## మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**కొల్చారం, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

గ్రామీణప్రాంత ప్రజలకు ఉచిత వైద్యశిబిరాలు ఓవరంలాంటివని, ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగంచేసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మాజీ ఎంపిపి మంజులకాశీనాథ్, సురారం మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దుర్గప్రియ, డాక్టర్ సుభద్ర, మేనేజర్ మహమూద్‌లు అన్నారు. శనివారం కొల్చారం మండలపరిధిలోని ఎనగండ్లగ్రామంలో బురుజు ఆవరణలో సురారం మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. వైద్యశిబిరంలో వైద్యులు దుర్గప్రియ, సుభద్రలు ప్రజలకు, రోగులకు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలుచేసి ఉచితంగా మందులు పంపిణీచేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు మెరుగైనవైద్యంకోసం హైదరాబాదులోని సూరారం మల్లారెడ్డిహాస్పిటల్‌కు తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్, అపెండిక్స్, గర్భసంచితొలిగించడం తదితరచికిత్సలు ఉచితంగాచేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యశిబిరంలో 160మందికి ఉచితంగా పరీక్షలునిర్వహించి మందులు పంపిణీచేశారు. 35మందిని మెరుగైనవైద్యంకోసం మల్లారెడ్డిహాస్పిటల్‌కు తరలిస్తున్నట్లు మేనేజర్ తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఉద్యోగులకు పిఆర్‌టియు ఆర్థిక చేయూత...

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

గత 19రోజులుగా సమ్మెచేస్తున్న ఉద్యోగులకు పాపన్నపేట మండల పిఆర్‌టియు సంఘీభావం తెలిపింది. వారి మౌలిక అవసరాల నిమిత్తం 18వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించింది.

ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ మాట్లాడుతూ న్యాయమైన వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా విద్యాశాఖలో భాగమై చాలీచాలని వేతనంతో ఇన్నాళ్లు పనిచేశారని పెరిగిన నిత్యావసర ధరలు దృష్టిలో ఉంచుకొని వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పత్రికా సంపాదకులు వెంకటరామిరెడ్డి, కృష్ణమూర్తి, అంజనాచారి, భవాని ప్రసాద్, నింగప్ప జనార్ధన్, విక్రాంత్, తాళ్ల శ్రీనివాస్, దేవయ్య, సిద్ధిరాములు, స్వామి, ప్రవీణ్ కుమార్, పిఆర్టియు పాపన్నపేట మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగోదాదేవికల్యాణం సుదర్శన యాగంలో పాల్గొన్న హరీష్‌రావు

**సిద్ధిపేట అర్బన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

సిద్ధిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామపరిధిలోని వికాసతరంగిణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శ్రీగోదాదేవికళ్యాణం, శ్రీసుదర్శన యాగంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా వేదపండితులు, వికాసతరంగిణి నిర్వాహకులు ఆశీర్వదించారు. అనంతరం సిద్ధిపేట టాక్సీ డ్రైవర్లతో హరీష్‌రావు ఆత్మీయంగా పలకరించారు. ఎమ్మెల్యేగా గెలిచినా, ప్రభుత్వంలేక అభివృద్ధి ఆగిపోయింది సర్ అని డ్రైవర్లు తెలిపారు.

## కనీస వేతనం రూ.26 వేలు అమలుచేయాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

**సిద్ధిపేట అర్బన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి..కనీస వేతనం రూ.26వేలు అమలుచేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికసంఘాల జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా టోకెన్ సమ్మెలోభాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీకార్మికులకు 6నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే చెల్లించాలన్నారు. జీవో60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్‌చేసి ఉద్యోగభద్రత కల్పించడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, బీమాసౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే నూతన సంవత్సరం జనవరిలో నిరవధికసమ్మెకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు, పంచాయతీ కార్మికసంఘం ప్రతినిధులు ఇప్పకాయల శోభ, అమ్ముల బాలనర్సయ్య, బర్మ కొమురయ్య, తునికి మహేష్, బాకీ యాదగిరి, రాజనర్సు, అండాలు, రాజమౌళి, కనకయ్య పాల్గొన్నారు.

## 4నెలల నుంచి మెస్‌బిల్లులు పెండింగ్

**రేవంత్‌రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదు**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



దుప్పట్లు పంపిణీ చేస్తున్న హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

గత 4నెలల నుంచి మెస్‌బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని..అసెంబ్లీలో సిఎం మాత్రం గ్రీన్‌ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్కరూపాయి బిల్లు పెండింగ్‌లో లేదని చెప్పడం విచిత్రంగా ఉందని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లాకేంద్రంలోని నాసరపుర కేంద్రంలోని బ్రిడ్జ్‌స్కూల్‌లో శనివారం విద్యార్థులకు స్వెటర్స్, దుప్పట్లు పంపిణీచేసి మాట్లాడారు. జీతం ఆగొచ్చు కానీ, మెస్‌బిల్లులు మాత్రం ఆగవు అన్న సిఎంమాట ఏమైందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి. చేతలు గడపదాటడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి మాటలముఖ్యమంత్రి తప్ప చేతలముఖ్యమంత్రి కాదన్నారు. ప్రభుత్వం ఆరుగ్యారెంటీలు అమలుచేయడం లేదని, మహాలక్ష్మీ తులంబంగారం ఏమైందని ప్రశ్నించారు. వెంటనే మెస్‌చార్జీలు విడుదల చేయాలన్నారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా, గల్లీకి విడుదల చేయడంలేదన్నారు. పెంచిన మెస్‌చార్జీలు నేటికీ అమలుకావడం లేదన్నారు. యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవచేయాలన్నారు. పిల్లలకు సేవచేస్తే భగవం తునికి సేవచేసినట్లేనని తెలిపారు. కార్యక్రమంలో పవనసుత యూత్ అధ్యక్షులు దొరగొల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొంక చంద్రం, కార్యదర్శి మన్నె యాదగిరి, సహాయకార్యదర్శి మండల రాజు, కాముని నగేష్, శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, రాజు, మల్లేశం, నర్సింలు, రాజు, శ్రీనివాస్, ఆంజనేయులు, లింగం, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను వెనక్కి పంపితే నష్టపోతారు



మాట్లాడుతున్న డిఈవో రాధాకిషన్

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులను వెనక్కిపంపిన విషయం తెలుసుకున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మండలవిద్యాధికారి ప్రతాప్‌రెడ్డితో కలిసి పాపన్నపేట కెజిబివి పాఠశాలను శనివారం మధ్యాహ్నం తనిఖీచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఒకదగ్గర కూర్చుండబెట్టి కౌన్సిలింగ్ నిర్వహించారు. కెజిబివి ఉపాధ్యాయులు సమ్మెచేస్తున్నందున ప్రత్యామ్నాయంగా పాపన్నపేట పాఠశాల ఉపాధ్యాయులను పంపించామని వారిని వెనక్కి పంపడం సమంజసంకాదని డిఇఓ పాఠశాల విద్యార్థులకు సూచించారు. మీకు కావలసింది విద్య, మీరు నష్టపోవద్దు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇతర పాఠశాల ఉపాధ్యాయులను పంపించారని, అలాంటిది ఉపాధ్యాయులను మీరు వాపస్‌పంపితే మీరే నష్టపోతారని సూచించారు. ఉపాధ్యాయులు వారిసమస్యలకోసం వారు పోరాడుకుంటారు. మీరు అందులో జోక్యంచేసుకొని మీజీవితాలు నాశనం చేసుకోవద్దు అంటూ డిఇఓ విద్యార్థులకు నచ్చచెప్పారు. అలాగే విద్యార్థులకు కెజిబివి స్టాఫ్ మద్దతు తెలపడం పట్ల డిఈవో అసహనం వ్యక్తంచేశారు.

## అభివృద్ధే లక్ష్యంగా పటిష్ట ప్రణాళికతో చర్యలు

**-ఎమ్మెల్సీ షేరి సుభాష్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పటిష్ఠప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ షేరి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై అదనపుకలెక్టర్ నగేష్, ముఖ్యప్రణాళిక అధికారి బద్రీనాథ్, పీఆర్ ఈఈ నరసింహులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ప్రథమస్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పటిష్ఠప్రణాళికలతో అహర్నిశలు కృషిచేస్తున్నామని, ఇందుకుగాను 2021-22, 2022-23 సంవత్సరాలకు గాను 5కోట్ల 60లక్షల రూపాయల వ్యయంతో 94పనులు చేపట్టడం జరిగిందని, ఇందులో సిసిరోడ్లు, భవననిర్మాణాలు ఉన్నట్లుగా చెప్పారు. ఇప్పటివరకు 55పనులు కంప్లీట్ చేయడం జరిగిందని, 24పనులు వివిధదశలో పురోగతిలో ఉన్నాయని వివరించారు. పెండింగ్‌పనుల్లో వేగం పెంచాలని, వివిధదశలలో పురోగతిలో ఉన్న పనులను వచ్చే జనవరి నెలాఖరు వరకు పూర్తిచేసే దిశగా లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. 2023-24 సంవత్సరానికి రూ.3కోట్లు మంజూరయ్యాయని, ప్రభుత్వమార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రతిపాదనలు సిద్ధంచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో గ్రీన్‌ఫండ్ కింద 62 లక్షల నిధులు మంజూరయ్యాయని, మెదక్ పట్టణంలో గానీ, కుల్చారం మండలంలో నవగ్రహవనం, నక్షత్రవనం కార్యక్రమం అమలుచేయాలన్న ఆలోచనతో ముందుకు పోతున్నామన్నారు. నవగ్రహవనం అనగా 9గ్రహాలకు సంబంధించి వివిధచెట్లు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని, 21నక్షత్రాలకు గాను చెట్లునాటి వాటిపేర్లు బోర్డులతో సహ ఏర్పాటుచేయాలని, వైకుంఠరథాలు మంజూరుచేసేందుకు కూడా పునరాలోచన చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## గ్రామీణ క్రీడారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

**-యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు**



సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీల దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

మెదక్‌పట్టణంలో శనివారం మహిళలకు అవుట్‌డోర్ స్టేడియంలో, పురుషులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీలు మొదలయ్యాయని యువజనక్రీడల నిర్వహణాధికారి నాగరాజు పేర్కొన్నారు. ఈక్రీడాపోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రీడారంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారుచేయాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు. ఇప్పటివరకు మొత్తం 21జిల్లాలు క్రీడాపోటీలకు రిపోర్టుచేశాయని, 336మంది పురుషులు, 320మంది మహిళలు ఈపోటీలలో పాల్గొన్నారని చెప్పారు. వీరితోపాటు 82మంది వివిధ జిల్లాల జట్టు మేనేజర్లు, కోచ్‌లు, 25మంది టెక్నికల్ అఫీషియల్స్, 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా యువజన, క్రీడాశాఖ సిబ్బంది మొత్తం 843మంది కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. ఈపోటీలు ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, ఎస్ఏటీజీ పరిశీలకుడు భరత్‌కుమార్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేష్, పీడీలు దాసరి మధు, దేవేందర్‌రెడ్డి, అశోక్, ప్రతాప్ సింగ్, రాజేందర్, చంద్రమోహన్, వినోద్, లతీఫ్, మాలతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోకండి

**-నర్సాపూర్ విద్యుత్‌శాఖ ఏడిఈ రమణారెడ్డి**



విలేకరులతో మాట్లాడుతున్న నర్సాపూర్ విద్యుత్‌శాఖ ఏడిఈ రమణారెడ్డి

**నర్సాపూర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

రైతులు పంటపొలాల్లో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మరమ్మతు విషయంలో రైతులు తమసొంత నిర్ణయాలు తీసుకోకూడదని, సంబంధిత విద్యుత్ లైన్‌మెన్ ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని నర్సాపూర్ విద్యుత్‌శాఖ ఏడీఈ రమణారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు వ్యవసాయంపై ఆధారపడి పంటలు పండిస్తూ జీవనం గడుపుతూ వారికుటుంబాలను పోషిస్తున్నారని అన్నారు. ఈనేపథ్యంలో తమవ్యవసాయ పంటపొలాల వద్ద బోరు మోటర్ల కోసం విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లను ఏర్పాటుచేసుకొని వ్యవసాయం చేస్తూ వివిధరకాల పంటలను సాగుచేస్తూ పంటలు పండిస్తున్నారు. అయితే ముఖ్యంగా గ్రామాలల్లోని రైతులు తరుచుగా తమ వ్యవసాయ పొలాలవద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య వచ్చినప్పుడు నేరుగా రైతు ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లి ఏబి స్విచ్, జంపర్ ఫ్యూజువైర్ లాంటి సమస్యలు వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, సంబంధిత విద్యుత్ లైన్‌మెన్‌లకుగాని ఉన్నతాధికారులకుగాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రైతులు సొంతగా మరమ్మతులు చేసుకుంటుండగా ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్‌చేయడం లాంటివిచేస్తూ వాటినిమార్చే క్రమంలో అనేక మంది రైతులు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఈవిధంగా రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తమ నిండుప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈమేరకు తనసొంత పొలంలోనే విద్యుత్ ప్రమాదానికి గురై ఎంతోమంది రైతులు వారివిలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఇప్పటికైనా రైతులు తమ పంటపొలాల్లో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఏదైనా లోపం ఉన్నా విద్యుత్ సరఫరా కాకున్నా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మలవద్ద మరమ్మతుల విషయంలో సొంత నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ఈమేరకు ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్దనఏదైనాసమస్య వచ్చినప్పుడు సంబంధిత స్థానిక లైన్‌మెన్, లేదా విద్యుత్ ఉన్నాతాధికారులకు సమాచారం ఇచ్చి ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులు చేయించుకోవాలని విద్యుత్‌శాఖ ఏడీఈ రమణారెడ్డి రైతులకు సూచించారు. రైతులు కరెంటు విషయంలో సమస్య తలెత్తినపుడు విద్యుత్‌శాఖాధికారులను తప్పకుండా సంప్రతించాలన్నారు. తొందరపడి సొంతనిర్ణయాలు తీసుకోకూడదని అన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల విషయంలో రైతులు అధికారులకు సహకరించాలని విద్యుత్‌శాఖ ఏడీఈ రమణారెడ్డి అన్నారు.

## సిఎంఆర్ బియ్యం డెలివెరీ వేగం పెంచాలి

**-అదనపు కలెక్టర్ నగేష్**




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

సిఎంఆర్ బియ్యం డెలివెరీ వేగంపెంచాలని జిల్లా అదనపుకలెక్టర్ నగేష్ రైస్‌మిల్లర్లను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్‌కార్యాలయంలో సిఎంఆర్ బియ్యం డెలివెరీ పురోగతిపై జిల్లాలోని రైస్‌మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా అదనపుకలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు వానాకాలం 2023-24 బియ్యం డెలివెరీని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపల 100శాతం పూర్తిచేసినందుకు హర్షం వ్యక్తంచేశారు. యాసంగి 2023-24సీజన్‌లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలుచేసి 2,52,013మెట్రిక్‌టన్నుల ధాన్యం జిల్లాలోని 67రైస్‌మిల్లులకు కేటాయించటం జరిగిందని, ఇందుకు గాను 1,70,856 మెట్రిక్‌టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉందని తెలిపారు. ఇందులో ఈ రోజునాటికి 99,339 మెట్రిక్‌టన్నుల బియ్యం ప్రభుత్వానికి మిల్లర్లు అందజేశారని, ఇప్పటికే 58శాతం టార్గెట్ పూర్తిచేశారని, మిగిలిన 42 శాతం టార్గెట్ పూర్తిచేయటానికి 71,517 మెట్రిక్‌టన్నుల బియ్యం గడువు లోపల ప్రభుత్వానికి అందజేయాలని రైస్‌మిల్లర్లకు ఆదేశాలు జారీచేశారు. ఇందుకుగాను ప్రభుత్వం 25జనవరి, 2025నాటికి 100శాతం టార్గెట్ పూర్తిచేయాలని, అందుకు తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈసమావేశంలో మెదక్ మున్సిపల్‌చైర్మన్ చంద్రపాల్, పౌరసరఫరాల జిల్లామేనేజర్ హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేశ్‌రెడ్డి, జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్, జిల్లా రైస్‌మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి ముక్కలు టెండర్లు..

**-3లక్షల 65వేల ఆదాయం**

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవాని క్షేత్రంలో కొబ్బరికాయల ముక్కలు ప్రోగుచేసుకునే హక్కుకై శనివారం కార్యనిర్మాణ అధికారి కార్యాలయంలో సీల్డ్ టెండర్లు నిర్వహించారు... వీటికోసం సీల్, బహిరంగ టెండర్లువేయగా నాగసన్‌పల్లి గ్రామానికి చెందిన తలారి లక్ష్మీనారాయణ 3లక్షల 65వేలకు హెచ్చుపాటపాడి సంవత్సరం కాలం పాటు పోగు చేసుకోవడానికి హక్కు పొందారు... దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ ఈఓ చంద్రశేఖర్, సిబ్బంది ప్రతాప్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన కాంగ్రెస్ నాయకుడు

**చిన్నశంకరంపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండలయువజన కాంగ్రెస్‌నాయకుడు ఉదయ్‌కుమార్ శనివారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రనాయకులు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఉదయ్‌తోపాటు పలువురు గ్రామ నాయకులు కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోచేరిన వారికి కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రనాయకులు మైనంపల్లి హనుమంతరావు పార్టీకండువా కప్పి ఆహ్వానించారు. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు చేస్తున్న అభివృద్ధి, అలాగే కాంగ్రెస్‌పథకాలు తిరిగి సొంతగూటికి వచ్చేలా చేశాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి, పుల్లారావు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సమస్యలు సత్వరం పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

ఎస్సీ,ఎస్టీల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వివిధకోర్టులలో పెండింగ్‌లో ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారంకోసం పబ్లిక్‌ప్రాసిక్యూటర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని, కోర్టుకేసులు, రెవెన్యూకేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతిగృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలవంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీ,ఎస్టీల కేసుల విచారణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతినెలా ఆయామండలాలలోని ఒకగ్రామంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సివిల్‌రైట్స్‌డేను, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాలలో కొత్తమెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదో లేదో డివిజన్ జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించాలని అన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిడి సాంఘిక సంక్షేమశాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి, వివిధసంక్షేమ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

జిల్లాలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారితో సమగ్రంగాచర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ సమావేశమందిరంలో జిల్లా అధికారులు, దివ్యాంగుల సంఘాలు, ప్రతినిధులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడారు. దివ్యాంగులకు ప్రతినెల మొదటిశనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సదరం సమస్యలపై అధికారులతో కమిటీ ఏర్పాటుచేయాలని వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ, వికలాంగుల సంక్షేమ శాఖాధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ కొరకు, రెన్యూవల్ కొరకు సంబంధిత దివ్యాంగులకు ఫోన్‌చేసి సమాచారం అందించాలని వికలాంగుల సంక్షేమశాఖ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ట్రైనీకలెక్టర్ మనోజ్, డిడబ్ల్యుఓ, లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్‌కుమార్, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు అడివయ్య, బసవరాజ్, జుబేదా, ప్రవీణ్‌కుమార్, జ్ఞానేశ్వర్, నర్సింలు, సునీల్, మహేష్‌కుమార్ సంబంధితశాఖాధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

జిల్లాలో రోడ్డుప్రమాదాలు జరగకుండా పోలీసు, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్‌శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశమందిరంలో, రోడ్డుప్రమాదాల నివారణ, తీసుకోవలసిన చర్యలపై సంబంధితశాఖల అధికారులతో అదనపుకలెక్టర్ సమీక్షాసమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఆర్‌అండ్‌బి, స్థానికసంస్థల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానికసంస్థల జిల్లా అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రోడ్డుప్రమాదాలను నివారించడంలో రహదారి భద్రతాచర్యలు కీలకమని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, జాగ్రత్తచర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే16 ఎక్స్‌టెన్షన్ పనులు జరుగుతుండటంతో, ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోడ్డుకి ఇరువైపులా కట్టుదిట్టమైన భద్రతాచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే రహదారులను శుభ్రంగా ఉంచాలని, చెత్తను రహదారుల పక్కన వేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈసమావేశంలో ఆర్‌అండ్‌బి ఈఈ రాంబాబు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**చిన్నశంకరంపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం మీర్జాపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్సై నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగ్ గ్రామానికిచెందిన యాదమ్మ చంద్రయ్యలు శుక్రవారం తమ ద్విచక్రవాహనంపై చిన్నశంకరంపేట మండలంలోని సూరారంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి గ్రామానికి వెళుతుండగా మీర్జాపల్లి శివారులోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో కిందపడ్డారు. ఈప్రమాదంలో యాదమ్మకు తీవ్రగాయాలు కావడంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో తరలించి చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స నిమిత్తం భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం యాదమ్మ మృతిచెందింది. మృతురాలి కుమారుడు దయాకర్ ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు మల్లన్న కళ్యాణం



కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో స్వామివారు

**కొమురవెల్లి, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
కొమురవెల్లి మండలకేంద్రంలో భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించడానికి పటిష్టమైన ఏర్పాట్లుచేశారు. భీమదేటుకుమ్మన్న పట్టుకోవడానికి 75సిసి కెమెరాలతో పాటు 361మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈనెల 29న ఆదివారం 10.45 నిమిషాలకు దేవాలయం ఆవరణలో తోటబావివద్ద స్వామివారి కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించడానికి కళ్యాణవేదికను ముస్తాబుచేశారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. మల్లన్న కల్యాణం జరుగుమండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లుచేశారు. కళ్యాణాన్ని వీక్షించడానికి సుమారు మూడుకరాల స్థలంలో కళ్యాణవేదికతోపాటు భక్తులసౌకర్యార్థం చలవపందిళ్లను ఏర్పాటు చేశారు. కళ్యాణానికి రాష్ట్రంతోపాటు పొరుగురాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు తరలిరానున్నారు. కళ్యాణానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, హాజరు కానున్నారు. గర్భాలయం నుంచి ఉత్సవవిగ్రహాలను 30కిలోలతో తయారుచేసిన వెండిసింహాసనంపై ఊరేగింపుగా కళ్యాణవేదిక అయిన తోటబావి వద్దకు తీసుకొస్తారు. కల్యాణంలో స్వామివారి తరఫున పడిగన్నగారి వంశస్తులు, అమ్మవార్ల తరఫున మహదేవుని వంశస్తులు పాల్గొంటారు. కార్యక్రమానికి ప్రభుత్వం తరపున మంత్రులు కొండాసురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్ పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్నారు. కళ్యాణం అనంతరం సంక్రాంతికి వచ్చే మొదటి ఆదివారం నుంచి 10 వారాల పాటు మల్లన్న జాతర జరుగుతుంది. ఈసారి కళ్యాణానికి ప్రత్యేక అధికారులుగా రామకృష్ణ, సుధాకర్‌రెడ్డిలు వ్యవహరించనున్నారు.

## సీనియర్ నాయకుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం



సిపిఐ సీనియర్ నాయకులు మోహినొద్దీన్ సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
ఉమ్మడి మెదక్‌జిల్లాలో సిపిఐ పార్టీ కార్మిక, కర్షక, ప్రజాపోరాటాలను సీనియర్ నాయకుల ఉద్యమస్ఫూర్తితో ఉద్యమిస్తామని, నేటికీ పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని సిపిఐరాష్ట్రనాయకులు వీర్లప్రకాష్‌రావు అన్నారు. సిపిఐ వందయేండ్ల ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా శనివారం సిపిఐ సిద్దిపేట జిల్లాకార్యదర్శి మంద పవన్, సంగారెడ్డిజిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ ఆధ్వర్యంలో ఉమ్మడిజిల్లా మాజీకార్యదర్శి ఎం.కె.మొహినొద్దీన్‌ను హైదరాబాద్‌లో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన రోజుల్లో గత ఉద్యమాలు, పోరాటాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నేటికీ మొహినొద్దీన్ సలహాలు, సూచనలు తీసుకొని ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను వేరు చేయడంపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
తడిచెత్త, పొడిచెత్త, హానికరచెత్త వేరుచేయడంపై గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ప్రజలకు శనివారం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నర్సయ్యల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం చెత్తను సరైన విధంగా వేరుచేసిన వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పంబాల అర్చన శివకుమార్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, వార్డు అధ్యక్షులు, నాయకులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన డిబిఎఫ్ నాయకులు




ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న డిబిఎఫ్ నాయకులు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
భూమిలేని, ఎకరంలోపు భూమి ఉన్న కుటుంబాలకు రూ.12వేల ఆర్థిక సహాయం పథకాన్ని వర్తింపజేసేవిధంగా మార్గదర్శకాలు రూపొందించాలని శనివారం గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళకు డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి వేణులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈపథకాన్ని ఉపాధిహామీలో వంద రోజులు పూర్తిచేసిన వారికి పరిమితం చేయకుండా భూమిలేని కుటుంబాలకు, అసంఘటిత కార్మికులకు, పట్టణ, గృహకార్మికులకు వర్తింపజేసే విధంగా విధివిధానాలు ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు.

## పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**చిన్నశంకరంపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులు శనివారం మహాపడిపూజను నిర్వహించగా మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మైనంపల్లి రంగారావు, గంగా నరేందర్, కోడూరి రమేష్ గౌడ్లు మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

# శాంతిభద్రతల విషయంలో పోలీసుల పనితీరు బాగుంది

### మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐజి సత్యనారాయణ

**సంగారెడ్డిబ్యూరో, డిసెంబరు 28, ప్రభాతవార్త**
శాంతిభద్రతల పనితీరులో సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుందని మల్టీజోన్ ఐజి సత్యనారాయణ అన్నారు వార్షికతనిఖీల్లో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం అంతా క్రైమ్ డిటెక్షన్, లాఅండ్‌ఆర్డర్ విషయాలలో, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి చేపట్టిన చర్యలు బాగున్నాయన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీస్‌శాఖ అవలంబిస్తున్న వివిధరకాల అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి కొత్తగా ట్రాఫిక్ ఈబైక్స్‌ను ప్రారంభించడం బాగున్నాయని అన్నారు. మాదకద్రవ్యాలనిర్మూలనకు ఎస్ నాబ్‌ను ఏర్పాటుచేసి సత్ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ఎలాంటి అల్లర్లు గొడవలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. యువత మద్యంసేవించి, డ్రంకెన్‌కండిషన్లో వాహనాలు నడపడం, పార్టీలలో డిజెలు ఏర్పాటుచేయడం నిషేధమని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, జిల్లా పోలీస్‌శాఖకు సహకరించవలసిందిగా జిల్లా ప్రజలను కోరారు, ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, ఎస్పి అడ్మిన్ ఎ.సంజీవరావ్, డిటిసి అదనపు ఎస్పీ శ్రీనివాస్‌రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి డిఎస్పీలు సత్యయ్యగౌడ్, రవీందర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూధర్మ జాగృతి మహాసభ



మాట్లాడుతున్న మహాదేవ్‌స్వామి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
సనాతన హిందూధర్మ జాగృతి మహాసభ విజయవంతం చేయాలని కామారెడ్డి గురుమెట్ మహాదేవ్‌స్వామి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సనాతన హిందూధర్మ జాగృతి మహాసభ సన్నాహకసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మహాదేవ్ స్వామి, హైందవసోదరులు మాట్లాడుతూ నాదేశం, నాధర్మం సనాతనబోర్డు మాలక్ష్యం అని సనాతన హిందూధర్మ జాగృతి మహాసభ జనవరి 19న ఆదివారం గజ్వేల్‌లోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభకు హిందువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పురోహితులు, పీఠాధిపతులు, హైందవసోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ నగర్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**కంటోన్మెంట్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ బోయిన్‌పల్లి, మహాత్మ నగర్‌లో గురు స్వాములు రాజు, సుమన్, పోచి స్వాములు ఆధ్వర్యంలో శనివారం నిర్వహిం చిన 22వ అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. అ య ్యప్ప భజనలు నామస్మరణతో మారుమ్రోగింది. ఈ పూజీ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జం పనప్రతాప్, బిజెపి నేత బానుక మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కంటోన్మెం ట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శని త్రయోదశిని పురస్కరించుకొని తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిడిపి ద్వారానే ఎస్సి,ఎస్టి, బిసిమైనార్టీలకు రాజకీయ గుర్తింపు

**గోషామహల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
తెలుగుదేశంపార్టీ బలోపేతం చేయాల్సిన భాద్యత టిడిపి నాయకులు, కార్యకర్తలపై ఎంతైనా ఉందని తెలుగు దేశం జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిని నర్సింహులు అన్నారు. జాతీయ టిడిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో భాగంగా గోషామహల్ నియోజకవర్గంలో శనివారం టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలసి టిడిపిసభ్యత్వ నమోద్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ రాంనారాయణయాదవ్, సీనియర్ టిడిపి నాయకులు ఘన్‌శ్యామ్‌బాటి, గోషామహల్ డివిజన్ ఇన్‌చార్జ్ కె.డి,దినేష్, సీనియర్ నాయకులు టి.అనిల్, వినోద్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటై తరువాతనే ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీలకు రాజకీయంగా గుర్తింపు లభించదన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు హైటెక్ సిటి నిర్మించడం ద్వారా హైదరాబాద్‌నగరానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించదన్నారు. కలసికట్టుగా టిడిపి సీనియర్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా జీవితబీమా ఉంటుందన్నారు. ప్రజలనుంచి విశేష స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఊర్మిలదేవి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ప్రజలకు మేలు జరుగాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ 5వ వార్డు ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త తేలుకుంట అరుణ్‌జ్యోతి సతీష్ గుప్త ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత ్సర క్యాలెండర్‌ను శనివారం వాసవికాలనీలో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025 సంవత ్సరంలో కంటోన్మెంట్ ప్రజలందరికి మేలు జరుగాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మణిగండ్ల శ్రీనివాస్, మధు ముదిరాజ్, చేరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్టు



గంజాయి నిందితుడిని చూపిస్తున్న అబ్కారీశాఖ పోలీసులు

**చిన్నశంకరంపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
గంజాయి విక్రయిస్తున్న యువకుడిని అరెస్టుచేసినట్లు రామాయంపేట ఎక్సైజ్ సిఐ రాణి తెలిపారు. చిన్నశంకరంపేట పట్టణంలోని ఓ స్టీల్‌పరిశ్రమ వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్ సిఐ రాణి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పరిశ్రమ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రాజేష్ ఋషిదేవ్ అనే వ్యక్తినీ, అతనివద్ద ఉన్న బ్యాగును పరిశీలించగా అందులో 190గ్రాముల ఎండు గంజాయి లభ్యమైనట్లు ఆమె తెలిపారు. ఎవరైనా అక్రమంగా గంజాయి క్రయవిక్రయాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ రాణి హెచ్చరించారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం తెలిస్తే తమకు తెలపాలని వారివివరాలను గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై విజయ సిద్ధార్థ, హెడ్ కానిస్టేబుల్ దుర్గారెడ్డి, వెంకటేశం, స్వామి, దినేష్, శ్రీకాంత్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**నిజాంపేట్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్‌కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల లో చికిత్స పొందిన పలువురు నిరుపేద బాధితులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా సిఎం సహాయనిధిని మంజూరి చేయించారు. దుండిగల్ మున్సిపాలిటీ, 130, 125, 126డివిజన్ల లోని చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరి పత్రాలను శనివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల ద్వారా నిరుపేదలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరే టర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివా స్, సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్

**జీడిమెట్ల, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని కూన కృష్ణా మహాలక్ష్మీ నగర్, మెట్కాన్ గూడలో వివిఎం బాక్స్ క్రికెట్‌ను శనివారం కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడున్న యువకులతో మాట్లాడుతూ క్రీడల వల్ల యువకుల శరీరానికి వ్యాయామం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చిరెడ్డి, నిర్వాహకులు వెంకటేష్, యాదయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, నాగరాజు, శ్రీధర్,రఘుపతిరెడ్డి, రాధాకృష్ణ, ధనిష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జనవరి 26న హైదరాబాద్ నుంచి ఢిల్లీకి పాదయాత్ర

**సైఫాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
బై ది పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేక్ అప్ డిమోక్రసీ మూమెంట్ పేరిట జనవరి 26వ తేదీన హైదరాబాద్ నుంచి న్యూఢిల్లీకి పాదయాత్రగా వెళుతున్న ఫౌండేషన్ అధ్యక్షుడు గణేష్‌కుసంబంధించిన పోస్టర్‌ను శనివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఎపిప్రభుత్వ మాజీ ప్రధానకార్యదర్శి ఎల్.బి. సుబ్రహ్మణ్యం, జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ 4డిమాండ్లతో చేస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని, ఒక రాజకీయ నాయకుడికి ఒకే పెన్షన్ ఉండాలని, ఒక నాయకుడు మరొక పార్టీలో చేరేముందు పదవి రాజీనామా చేయాలని, ఒకరు ఒకేనియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పిఆర్టీయూ ఆర్థిక చేయూత



ఎస్ఎస్ఏ ఉద్యోగులకు శాఖ ఆర్థిక చేయూతనిస్తున్న పిఆర్టీయు నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త: గత 19 రోజులుగా న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పీఆర్టీయూ పాపన్నపేట మండల శాఖ శనివారం సంఘీభావం తెలిపి వారికి మౌలిక అవసరాల నిమిత్తం 18 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్‌లు మాట్లాడుతూ న్యాయమైన వారి డిమాండ్‌లను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్ధాలుగా విద్యాశాఖలో భాగమై చాలీ చాలని వేతనంతో ఇన్నాళ్లు పని చేశారని, పెరిగిన నిత్యవసర ధరలు దృష్టిలో ఉంచుకొని వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, ఉన్నత పాఠశాలల్లో నుండి మహిళా ఉపాధ్యాయినీలకు కేజీబీలలో ఎస్‌వోలుగా నియామక ఉత్తర్వులు వెంటనే నిలిపివేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వారిని రెగ్యులరైజ్ చేస్తూ సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పత్రికా సంపాదకులు వెంకటరామిరెడ్డి, కృష్ణమూర్తి, అంజనా చారి, భవాని ప్రసాద్, నర్సింలు, మహేష్ కుమార్, సతీష్ గౌడ్, నింగప్ప, వెంకటరమణ, జనార్ధన్, విక్రాంత్, తాళ్ల శ్రీనివాస్, దేవయ్య, రాఘవేందర్, సిద్దేశ్వర్, పవన్ కుమార్, సిద్దిరాములు, స్వామి, ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు, సంతోష్ కుమార్, అన పోతారెడ్డి, సంపత్ కుమారి, శ్యామల, సుబ్బమ్మ, మధుసూదన్, పీఆర్టీయూ పాపన్నపేట మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

-మెదక్ డిఎల్‌పివో సురేష్‌బాబు

**పెద్దశంకరంపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లసర్వేను వేగవంతం చేయాలని మెదక్ డిఎల్‌పివో సురేష్‌బాబు అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులతో మాట్లాడడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో రఫిక్ ఉన్నిసా, ఎంపివో విఠల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జెడ్పీ సిఈవో



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న జెడ్పీ సిఈవో ఎల్లయ్య

**కొల్చారం, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మెదక్ జెడ్పీ సిఈవో ఎల్లయ్య అన్నారు. శనివారం మండలకేంద్రమైన కొల్చారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జెడ్పీ సిఈవో ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో కృష్ణవేణి, ఎపివో మైపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, కారోబార్ వడ్ల ప్రభాకర్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ మిల్లర్ బోల్తాపడి 10మందికి తీవ్రగాయాలు



బోల్తాపడిన ట్రాక్టర్ మిల్లర్

**వెల్దుర్తి, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
ట్రాక్టర్ మిల్లర్ బోల్తాపడి 10మందికి గాయాలైన సంఘటన మండల కేంద్రమైన మాసాయిపేటశివారులో శనివారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చేగుంట మండలం అనంతగిరి గ్రామానికిచెందిన 17మంది కూలీలు ట్రాక్టర్ మిల్లర్‌పై చిన్న శంకరంపేట మండలం సూరారంగ్రామంలో భవననిర్మాణం నిమిత్తం వెళ్తున్నారు. ఈక్రమంలో మాసాయిపేటశివారులోకి రాగానే ట్రాక్టర్‌మిల్లర్ బోల్తాపడటంతో అందులో ఉన్న 10మందికి తీవ్రగాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు 108అంబులెన్స్‌లో క్షతగాత్రులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 10మందిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు, వీరిని మెరుగైనవైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు సమాచారం

## ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

-జిల్లా విద్యాధికారి రాధాకిషన్



ఉచిత వైద్యశిబిరంలో డిఈఓ రాధాకిషన్‌కి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**చిన్నశంకరంపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. శనివారం చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు ఆధ్వర్యంలో సురేఖ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ కంటి పరీక్షలను చేయించుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘాన్ని ఆయన అభినందించారు. శిబిరంలో సుమారు 100మందికి పరీక్షలు నిర్వహించగా పదిమందికి శస్త్రచికిత్సలు అవసరమని కంటి వైద్యులు సాయికిరణ్, సురేఖలు తెలిపారు. వారికి శస్త్రచికిత్సలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, శివప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మంజీరానదిలో గుర్తుతెలియని వ్యక్తిశవం లభ్యం

**కొల్చారం, డిసెంబరు 28, ప్రభాతవవార్త:**
కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామశివారులో ఏడుపాయల దేవస్థానానికి వెళ్లేమార్గంలో మొదటిబ్రిడ్జి కింద మంజీరానీటి మడుగులో శనివారం ఒక గుర్తుతెలియని మగవ్యక్తి శవం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, మృతుని వయస్సు దాదాపు 46సంవత్సరాలు ఉంటుందని, మృతుడి ఒంటిమీద ఎర్రటి ఆఫ్ బనియన్, బ్లూ కలర్ ప్యాంట్ కలిగి ఉన్నాడని, అతడి కుడి చేతికి నల్లటిదారం ఉందని తెలిపారు. పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ అరుంధతి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కొల్చారం ఏఎస్ఐ తారసింగ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు చిన్నశంకరంపేట నారాయణగౌడ్ తెలిపారు. మండలపరిధి సూరారం గ్రామానికి చెందిన నాగరాజు (34), నవనీత దంపతులు. వీరికి 12సంవత్సరాల లోపు ఉన్న ఇద్దరు కుమారులు ఉన్నారు. నాగరాజు కూలీపనులు చేసుకుంటూ ఉండేవాడు. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అవడంతో బుధవారం మధ్యాహ్నం భార్యనవనీతకు ఫోన్‌చేసి గ్రామంలో ఉన్న కుమ్మరికుంట వద్ద పురుగులమందు తాగానని చెప్పడంతో వెంటనే ఆమెవెళ్లి చూడగా నాగరాజు అక్కడ పడి ఉన్నాడు. 108అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయం చికిత్స పొందుతూ నాగరాజు మృతిచెందాడు. మృతునిభార్య నవనీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.